విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

బుధవారం 05 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ఘనంగా రథసప్తమి

స్వామివారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-మార్కాపురం : రథసప్తమి వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. సూర్యవాహనం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువజామునే పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో రథసప్తమి ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు ఎస్పీ ఏఆర్ దామోదర్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు, సబ్ కలెక్టర్ వెంకట నాగ త్రివినాగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, పార్టీ నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ మిగతా 2 లో...

జల గగనం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తుతుంది. ఇప్పటికే గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని పలు గ్రామాలకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. రోజులు గడిచేకొద్ది పశ్చిమ ప్రాంతంలో ఎక్కువ గ్రామాలకు తాగునీటి సమస్య ఎదురయ్యే ప్రమాదం పొంచి ఉంది. మరోపక్క ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. దీంతో భూ గర్భ జలాలు కూడా అడుగంటుతున్నాయి. వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ముందస్తుగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య నివారణకు తగు చర్యలు చేపడితే తప్ప ఈ ఏడాది తాగునీటి సమస్యకు పరిష్కారం దొరకదు. ముఖ్యంగా జిల్లాలో గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికీ పలు గ్రామాలకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేవారు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే తప్ప మంచినీటి సమస్యకు శాశ్విత పరిష్కారం దొరకదని అధికారులు వెల్లడిస్తున్నారు. గత 15 సంవత్సరాల నుంచి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం, ఈ ప్రాంత వాసులకు తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు వ్యవసాయానికి నీళ్లు విడుదల చేస్తామని ప్రభుత్వం మారినప్పుడల్లా చెప్పడమే తప్ప ప్రాజెక్టును పూర్తి చేసిన దాఖలాలు లేవు. గత వైసీపీ ప్రభుత్వ మిగతా 2 లో...

- పొంచివున్న తాగునీటి ఎద్దడి
- గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా
- తగ్గుతున్న భూగర్భ జలాలు
- పెరుగుతున్న ఎండల తీవ్రత
- వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితేనే పరిష్కారం
- ముందస్తు చర్యల్లో అధికార యంత్రాంగం

జీవనశైలి మార్పుతోనే క్యాన్సర్ నుంచి రక్షణ

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ప్రజలు తప్పించుకోవాలంటే జీవన శైలిలో మార్పు రావాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు జరిగాయి. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ వెంకట మురళి జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ పాఠశాల విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, క్యాన్సర్ ముప్పును నిరోధిద్దాం అంటూ విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినదించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. క్యాన్సర్‌ను ఎదుర్కోవడానికి ప్రజల ఆహార అలవాట్లలో మార్పు అవసరమని కలెక్టర్ చెప్పారు. చెడు వ్యసనాలు మానాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పుడే క్యాన్సర్ వ్యాధిని అరికట్టగలమన్నారు. దశలు దాటితే ప్రాణాంతకమన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై క్యాన్సర్‌కు గురి కావద్దని కలెక్టర్ చెప్పారు. నిండు నూరేళ్ళ జీవించాలంటే మీ ఆరోగ్యం మీ చేతిలోనే ఉందన్నారు. మీ అలవాట్లు, జీవనశైలిలో మార్పు ద్వారానే వ్యాధి మిగతా 2 లో...

పెద్దారవీడు, దోర్నాల పోలీస్ స్టేషన్లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ 4 లో..

సైబర్ నేరగాళ్ల వలలో విశ్రాంత ఎంఈఓ

రూ.36 లక్షలు కాజేసిన దుండగులు

2లో

సీఎం చంద్రబాబు స్థలం ఆక్రమించిన నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడించిన డీఎస్పీ రామాంజనేయులు

విశాలాంధ్ర - బాపట్ల : కార్యాలయ టీడీపీ నిర్మాణం కోసం నారా చంద్రబాబు నాయుడుకు రిజిస్ట్రేషన్ చేసిన స్థలాన్ని నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసిన ఘటనలో నిందుతులను బాపట్ల పట్టణ పోలీసులు అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపారు. బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీనివాసకాలనీలో సర్వే నంబర్ 969-1లో తొమ్మిదిన్నర సెంట్ల స్థలంలో టీడీపీ కార్యాలయం నిర్మాణం కోసం తెలుగుదేశం పార్టీ అభిమాని ముప్వా సుబ్బారావు తనయుడు హరీష్ విరాళంగా నారా చంద్రబాబునాయుడు పేరుతో 2000వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. అయితే 2010వ సంవత్సరంలో ఆ భూమిని బాపట్ల పట్టణం మిగతా 2 లో...

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌లో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదంను యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకగా కలిశారు. పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. ఆయన వెంట మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను తరిమికొడదాం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్ మహమ్మారిని సులభంగా జయించవచ్చని వైద్యాధికారులు బి మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్‌లు అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో మంగళవారం అంతర్జాతీయ క్యాన్సర్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధూమపానం చేయడం వలన అధికంగా క్యాన్సర్ వ్యాధి సోకుతుందని అన్నారు.40 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి ఒక్కరు ముందస్తు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని, నేడు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ముందుగా క్యాన్సర్ వ్యాధిపై పాఠశాల విద్యార్థులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ డి వెంకటరావు, సూపర్వైజర్ ఎం నాగేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అతివేగం ప్రాణాలకే ప్రమాదం

విశాలాంధ్ర -కొండపి : అతివేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ తెలిపారు. కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జెసిబి తో స్థానిక పొగాకు బోర్డు దాటిన తరువాత ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించారు. సిఐ సోమశేఖర్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. దారి మలుపులో వాహనాలు నిదానంగా నడపాలన్నారు. అతివేగం ప్రాణాలకే ప్రమాదం అని సూచించారు. వాహనం నడుపు సమయంలో ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటించాలని తెలపడం జరిగింది. ట్రాక్టర్లలో ప్రయాణం చేసే సందర్భంలో డోర్లు ఓపెన్ చేయరాదని ఆటోలో పరిమితికి మించి వాహనాలు నడపరాదని అదే విధంగా అతివేగంతో వాహనం తనకు గాని ఇతరులకు గాని ప్రాణ నష్టం కలిగే అవకాశం ఉన్నదని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ ను పాటించినట్లయితే యాక్సిడెంట్లను నిరోధించవచ్చని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రేమ్ కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠ దేవుడు వెంకటేశ్వర స్వామి నగరోత్సవం

విశాలాంధ్ర-చీమకుర్తి : రథసప్తమి సందర్భంగా శ్రీ కలియుగ వైకుంఠ దేవుడు వెంకటేశ్వర స్వామి నగరోత్సవం వైభవంగా చీమకుర్తిలోని గోవింద స్వాములు హరిహర క్షేత్రం నందు వేంచేస్తున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని వైభవంగా నగరోత్సవాన్ని నిర్వహించారు.

సైబర్ నేరగాళ్ల వలలో విశ్రాంత ఎంఈఓ

రూ.36 లక్షలు కాజేసిన దుండగులు

ఆన్‌లైన్ మోసగాళ్లతో అప్రమత్తం : సీఐ ఖాజావలి

విశాలాంధ్ర - కనిగిరి: కనిగిరి పట్టణానికి చెందిన విశ్రాంత ఎంఈఓ మూలె బ్రహ్మానందరెడ్డి సైబర్ నేరగాళ్ల వలలో పడి రూ.36 లక్షలు పోగొట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. గత నెల 17వ తారీఖున మూలె బ్రహ్మానంద రెడ్డికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి మీపై కేసు రిజిస్టర్ అయిందని బెంగళూరు నుంచి సిఐని మాట్లాడుతున్నానని ముంబైలో మీపై కేసు రిజిస్టర్ అయిందని నేరగాళ్లతో మీకు పరిచయం ఉందని ఆయనను బెదిరించి మీ మీద కేసు లేకుండా చేయాలంటే 36 లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో... భయపడిన మూలె బ్రహ్మానంద రెడ్డి 36 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్ల అకౌంట్‌కి పంపించడం జరిగింది. అంతటితో ఆగకుండా మళ్లీ మళ్లీ ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేస్తుండడంతో ఏం చేయాలో అర్థం కాని మూలె బ్రహ్మానంద రెడ్డి తన పెద్ద కుమారుడికి విషయం తెలియజేయగా ఆయన పోలీసులను ఆశ్రయించడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్‌లను క్లోజ్ చేయడం జరిగింది. అనంతరం కనిగిరి సీఐ ఖాజావలి మాట్లాడుతూ సమాజంలో సైబర్ నేరాలు విస్తృతంగా పెరుగుతున్నాయని దానికి కారణం మనిషిలోని అత్యాశ, భయం, అమాయకత్వాలే ప్రధాన కారణాలని నేడు ప్రతి ఒక్కరు ఆండ్రాయిడ్ ఫోన్స్ వాడుతున్నారని ఈ ఆండ్రాయిడ్ ఫోన్స్ వాడేటప్పుడు జాగ్రత్త వహించాలని ఈమధ్య కాలంలో డిజిటల్ అరెస్టు చేస్తున్నట్టు ఫోన్ కాల్స్ రావడం అలాగే మీ పిల్లల్ని డిజిటల్ అరెస్ట్ చేశామని ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టుల పేరా ప్రజల్ని మోసం చేస్తున్నారని అసలు డిజిటల్ అరెస్టులు అనేవి ఉండవని ప్రజలు ఇటువంటి డిజిటల్ అరెస్టులు పేరా వస్తున్న ఫోన్ కాల్స్‌ను పట్టించుకోవద్దని ఎవరైనా మీకు ఫోన్ చేసి మీ పిల్లల్ని డిజిటల్ అరెస్ట్ చేసామని లేదా మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తామని ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేస్తే భయపడకుండా అటువంటి ఫోన్ కాల్స్ చేసిన వారి విషయాలు మా దృష్టికి తీసుకురావాలని సీఐ ఖాజావలి ఈ సందర్భంగా తెలిపారు.

జలం గగనం

(మొదటిపేజీ తరువాయి)

హయాంలో వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్‌ను పూర్తి చేశామని, అప్పటి ముఖ్యమంతి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేశారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి కాకుండానే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టును మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారనే విమర్శలు కూడా పెద్ద ఎత్తున వచ్చాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడితే మొదటి ప్రాధాన్యతగా వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు బహుమతిగా ఇస్తామని ప్రతిపక్షంలో ఉన్న అప్పటి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో మార్కాపురంలో ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తయినప్పటికీ వెలుగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వం దృష్టి పెట్టిన దాఖలాలు కన్పించడం లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు జరగలేదు. గత మాసంలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత పెరిగింది. దీంతో భూగర్భ జలాలు కూడా అడుగంటుతున్నాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా జిల్లాలో త్రాగునీటి సమస్య మరింత తీవ్రంగా ఉండే అవకాశాలు లేకపోలేదు. దీంతో జిల్లాలో ప్రజలకు త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరాచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే పలు గ్రామాల్లో అధికారులు అధికారులు సరఫరా చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నిధులు సకాలంలో రాకపోవడంతో మంచినీటిని సరఫరా చేయడం కూడా కష్టతరంగా మారింది. పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే తప్ప ఆ ప్రాంత ప్రజలు శాశ్విత పరిష్కారం లేదు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు అందరూ కలిసికట్టుగా వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు రాబట్టి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఐక్యంగా ముందుకెళ్లాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అధికారులు కూడా ట్యాంకర్ల ద్వారా వేసవిలో పూర్తి స్థాయిలో మంచినీటిని సరఫరా చేయడం కొంచెం కష్టమేనని చెప్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆ ప్రాంత వాసులు వేడుకుంటున్నారు.

నిందితుల అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

వెంగళవిహార్‌కు చెందిన మార్పు నిర్మలదేవి ఆమె కుమారుడు మార్పు సతీష్‌కు నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయంలో అప్పటి తహశీల్దారు సత్యన్నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కొంతకాలం తరువాత మరలా నకిలీ పత్రాలను ఒరిజినల్ పత్రాలుగా చూపించి పలు దఫాలుగా ఏడు సార్లు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయంపై టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నకిలీ పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసిన 9 మందిని గుర్తించామన్నారు. వీరిలో కారుమూరి సత్యవేదం, బుడ్డి శ్రీనివాసరావు, నక్కల శ్రీనివాసులు, నక్కల లలిత, కోట శివారెడ్డి, ఉప్పాల కోటేశ్వరరావు, నక్కల సత్తార్‌రెడ్డి, నందనం నరసింహ రావులను అరెస్టు చేశామన్నారు. నిందితుల వద్ద ఉన్న అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా భూములు స్వాధీనం చేసుకుంటే చర్యలు తప్పవని స్థలం విషయాల్లో ఎవరైన భయపెడుతుంటే పోలీసులను సంప్రదించాలని విచారించి న్యాయం చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును రెండు రోజుల వ్యవధిలోనే పూర్తిస్థాయిలో విచారించి నిందితులను అరెస్ట్ చేసిన పట్టణ సీఐ ఆర్.రాంబాబును ఎస్పీ తుషార్‌డూడి, డీఎస్పీ వీరాంజనేయులు అభినందించారు. మీడియా సమా వేశంలో పట్టణ ఎస్సైలు విజయ్‌కుమార్, చంద్రావతి, సిబ్బంది ఉన్నారు.

జీవనశైలి మార్పుతోనే క్యాన్సర్ నుంచి రక్షణ

(మొదటిపేజీ తరువాయి)

వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్ట గలమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, శారీరక శ్రమ ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రజలు చైతన్యవంతులై క్యాన్సర్ మహమ్మారిని సమాజం నుంచి పారదోలాలన్నారు. ఎన్నో ప్రమాదకరమైన రోగాలు, వ్యాధులు, వైరస్‌లతో మానవజాతి ఇబ్బందులు పడినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. దుర్వ్యసనాలు, మాదక ద్రవ్యాలు,చెడు అలవాట్లు, నిర్లిప్తత, అవగాహన లోపంతో ప్రజలు క్యాన్సర్‌కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యాధి నివారణకు పూర్తిస్థాయిలో మందులు లేనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జీవనయానంలో మార్పుల కొరకు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.

వ్యాయామం చేస్తూ,సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మానవ మనుగడలో వ్యాధులను అధిగమించవచ్చన్నారు. సర్వసాధారణంగా ప్రజలలో అధిక సంఖ్యలో నమోదయ్యే బిపి,షుగర్ వ్యాధుల నుంచి బయట పడవచ్చన్నారు. నేటి యువత దేశం,సమాజానికి ఉపయోగపడేలా క్రమశిక్షణతో మెలగాలని ఆయన కోరారు. క్యాన్సర్ రాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి,మంచి ఆహారం తీసుకోవాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, మహిళా,శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, డిఆర్‌డిఏ పీడీ పద్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు, ఎన్‌సిడిసిడి డాక్టర్ సౌజన్య పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి

(మొదటిపేజీ తరువాయి)

మాలపాటి వెంకటరెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు ఉన్నారు. స్వామివారు ఏడు వాహనాల్లో మాడ వీధులలో ఊరేగింపుగా కలియతిరిగారు. ఈ వాహనాలలో అతి ముఖ్యమైన వెండి రథంపై స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామివారి ఊరేగింపులో భక్తులు ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి ఊరేగింపుకు ముందుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. శ్రీ అలమక లక్ష్మీనారాయణ కోలాట బృందం నిర్వాహకురాలు గుంటక వనజాక్షి ఆధ్వర్యంలో జరిగిన కోలాట ప్రదర్శన భక్తులను అమితంగా ఆకర్షించాయి. జై లక్ష్మీ చెన్నకేశవ అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే

కందుల నారాయణరెడ్డి దగ్గరుండి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గొలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

భారీ బందోబస్తు : రథసప్తమి వేడుకల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేందుకు డీఎస్‌పి నాగరాజు ఆధ్వర్యంలో సీఐ సుబ్బారావు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. నాలుగు మాడ వీధులతో పాటు పట్టణంలోని పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు.

మతోన్మాదంతో బీజేపీ పాలన

మస్తానయ్య వర్ధంతి సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-పామూరు : సీపీఐ మాజీ మండల కార్యదర్శి నీరుకట్టు మస్తానయ్య నేటి తరానికి ఆదర్శప్రాయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. మస్తానయ్య 26 వర్ధంతి వేడుకలను మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కందుకూరు రోడ్డు లోని మస్తానయ్య స్తూపం వద్ద పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎలమందరెడ్డి భవన్ లో పాలపర్తి మస్తాన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన మస్తానయ్య పట్టణంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. ఆయన చేసిన సేవకులకు శాశ్విత గుర్తింపుగా కందుకూరు రోడ్డులో ప్రజల సహకారంతో స్థూపమును నిర్మించడం జరిగిందన్నారు. ఆయనకు సంతానం లేనప్పటికీ కార్యకర్తలే బిడ్డలుగా చూసుకుంటూ పార్టీ బలోపేతానికి తుది శ్వాస వరకు కృషి చేసిన మస్తానయ్య చిరస్మరణీయుడని కొనియాడారు. ఆదాని, అంబానీ, బడా పారిశ్రామికవేత్తల కు దేశ సంపదను అప్పగిస్తూ ప్రైవేటీకరణకు బిజెపి పాలన ద్వారాలు తెలిసిందని, సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా శరవేగముగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ భారతదేశంలో మూఢ, మత విశ్వాసాలతో పాలన సాగించడం దురదృష్టకరమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వారి అడుగులకు బడుగులెత్తి ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో దేశాన్ని పాలిస్తున్నారని నారాయణ విమర్శించారు. వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో కూరకపోయిందని విమర్శించిన టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే పనిని కొనసాగిస్తున్నారని నారాయణ అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను తగలబెట్టండి పగలగొట్టండి, అని ఉపన్యాసాలు ఇచ్చిన లోకేష్ బాబు స్మార్ట్ మీటర్లను ఎందుకు వ్యతిరేకించడలేదని నారాయణ ప్రశ్నించారు. వైసీపీకి పట్టిన గతే 2029 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి తప్పదని నారాయణ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, ఆకుల మోహన్ రావు, ఇర్రి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : రథసప్తమి సందర్భంగా రథోత్సవానికి వచ్చే పక్క జన సందోహానికి అల్పాహారం ను1986-87 పదవ తరగతి పూర్వ విద్యార్థులు పంచిపెట్టారు. వివరాల ప్రకారం మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం ప్రతి ఏడాది జరుపుకోవడం మానవాహితీ. అలాగే ఈ రదోత్సవానికి మార్కాపురం చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు భారీ సంఖ్యలో వస్తుంటారు. వీరందరికీ ఆహారాన్ని అందించేందుకు ఎంతోమంది కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఇలాగే ఎన్నో సేవా కార్యక్రమాలను పూర్వ విద్యార్థుల సంఘం నిర్వహిస్తూ ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుంటక సుబ్బారెడ్డి అన్న రాములతోపాటు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పెసర మినుము పంటలు సాగు చేసిన రైతులు సస్య రక్షణ చర్యలు పాటించాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని వేముల, వేముల బండ గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏడిఏ మాట్లాడుతూ పెసర, మినుములో బూడిద రంగు తెగులు, తెల్ల దోమ సోకి ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ రబి కాలంలో బూడిద రంగు వ్యాప్తి మరియు ఉధృతి ఎక్కువగా ఉంటుందని, దీని నివారణకు లీటరు నీటికి ఒక గ్రాము కార్బండి జిమ్ లేదా రెండు మిల్లీమీటర్లు హెక్సాకోనజిల్ లేదా ప్రొఫికా నాజిల్ ఒక మిల్లి లీటరు కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. తెల్ల దోమ ఆకుల లోని రసాన్ని పీల్చి పల్లాకు తెగులు వ్యాపింపజేస్తాయి.

దివ్యంగులకు లక్ష్మిచే బస్‌పాస్‌లు అందజేత

విశాలాంధ్ర-దర్శి : టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో 35 మంది దివ్యాంగులకు బస్సు పాసులు అందజేశారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యంగుల పట్ల మంచి అభిప్రాయంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి డిపో మేనేజర్ శంకర్రావు టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ సందు వెంకట్రావు దర్శి నియోజకవర్గ అధ్యక్షులు పూనల ఓబయ్య సెక్రటరీ సామేలు శ్యాము టైసన్ ముక్కుమూరు దివ్యాంగుల అధ్యక్షులు బాబురావు సుబ్బారావు అమ్మ సాంబయ్య ఆర్టీసీ జాన్ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఐజికి ఫిర్యాదు చేసినందుకు బాధితులపైనే తప్పుడు కేసులు

దళిత నేత నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు : దళిత బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన యువకులపై పోలీసులు కేసు నమోదు చేయడం లేదని గుంటూరు ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠికి ఫిర్యాదు చేసిన బాధితులపై, బాధితులకు అండగా నిలిచిన తనపై తప్పుడు కౌంటర్ కేసు నమోదు చేసిన ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్‌కు దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అభినందనలు తెలిపారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, బాధితులు ఐజిని కలవడం నేరమా అని ప్రశ్నించారు. తాలూకా సీఐ అజయ్ కుమార్ దృష్టిలో ఐజిని కలవడం నేరం లాగే ఉందని, అందుకే బాధితురాలు అన్నయ్య మేళం శాంతి వర్ధన్, తల్లి రమణపై కౌంటర్ కేసు నమోదు చేశారన్నారు. ఒంగోలు పట్టణంలోని కేశవరాజుకుంటకు చెందిన ఎస్సీ బాలిక పట్ల స్థానిక యువకులు కొద్దిరోజులుగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, బాలిక అన్న, తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. నిందితుల్లో ఒకరి తల్లి మల్లేశ్వరి తెలుగుదేశం పార్టీ నాయకురాలు కావడంతో, తనకున్న పరిచయాలను ఉపయోగించుకొని కేసు కట్టకుండా సీఐ అజయ్ కుమార్ పై ఒత్తిడి తెచ్చారన్నారు.

ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాలలోని ఇందిరా నగర్‌లో ఒక గృహంలో చోరీ జరిగిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. అందిన సమాచారం మేరకు ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్న పాల్తి రాజేష్ అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. గృహంలో ఎవరూ లేని సమయాన్ని చూసి దొంగలు ఇంటి కట్టాజనం తాళాలను బీరువా తాళాలను పగలగొట్టి బీరువాలోని పదివేల రూపాయలు నగదు, రాజేష్ కుమారునికి చెందిన బ్రాస్లెట్లు, ఉంగరాలు, దొంగలు దొంగలించారని తెలియజేశారు. పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ దొంగతనం జరిగిన ఇంటిని పరిసరాలను క్లూస్ టీంతో కలిసి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పెద్ద దోర్నాల ఎస్ఐ వి మహేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతులు పేర్లు నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-దొనకొండ: పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు తమ పేరును నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ తెలిపారు. మండలంలోని రామాపురం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందేందుకుగాను ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు నంబర్‌ను కేటాయించటం జరుగుతుందన్నారు. ఇందుకుగాను తమ పేర్లు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలన్నారు. భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, మొబైల్ నంబర్‌తో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సహాయకులు క్రిష్ణారెడ్డి, గ్రామ రైతులున్నారు.

ఆశా కార్యకర్తల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు సీఐటీయు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. అధ్యక్షులు పగిడిపోగు షాలేము కుమారి, ఉపాధ్యక్షులు వడ్లమూడి రాజేశ్వరి, కార్యదర్శి యండ్లూరి నాగేంద్రమ్మ, కోశాధికారి నూనె దీనా, గౌరవ అధ్యక్షులు చిరుపల్లి అంజయ్య మరియు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆశాక కార్యకర్తలకు ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తమ హక్కుల సాధన కోసం యూనియన్‌గా ఏర్పాటు చేసుకున్నామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామంటూ కమిటీ నాయకులు తెలిపారు.

ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని హుస్సేన్ పురం, మొగల్లూరు సచివాలయాలను మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన పలు రికార్డులను పరిశీలించిన సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు సిబ్బంది హాజరు రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు ఏపే సమస్యల పైన ప్రజలు సచివాలయానికి వస్తున్నారో అవన్నీ పరిష్కరించే విధంగా చూడాలన్నారు. మండల పరిషత్ అభి వృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలోని యడవల్లి, గంటవానిపల్లి గ్రామంలలో వ్యవసాయ శాఖ వారు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా పీఎం కిసాన్, ఈ పట్టానమోద, అమలు అవుతున్న పథకాలు నమోదు, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల వలన ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేసారు. అలాగే గ్రామాలలో సాగుచేసిన మిరప, బత్తాయి, బొప్పాయి పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేయండం జరిగింది. టిడిపి మండల కన్వీనర్ ఎరువ మల్లికార్జున రెడ్డి, పి హెచ్ ఎ సంధ్యా బాయి, ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది ఆనందరావు, కాసేయ్య, రాజేయ్య, రవి రైతులు పాల్గొన్నారు.

ఎస్పీ దామోదర్‌కు అభినందనలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్ సాధారణ తనిఖీలో భాగంగా పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి న జిల్లా ఎస్పీ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేసిన పెద్ద దోషాల మండల టిడిపి నాయకులు. పెద్ద దోర్నాల తెదేపా మండల అధ్యక్షుడు ఏరువ మల్లికార్జున రెడ్డి, టీడీపి రాష్ట్ర టిఎన్‌టిసి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, యువ నాయకులు బట్టు రిత్విక్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మంజుర్ భాష, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలో అల్లినగరం మరియు బ్రాహ్మణపల్లి గ్రామాలలో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ" కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి, దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ సహాయ కులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్‌సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలుబాటును కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.శిరీష, గ్రామ వ్యవసాయ సహాయకులు రమణమ్మ, ప్రకృతి వ్యవసాయం ఐ.సి.ఆర్.పి. కె. లక్ష్మయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

చిత్తడి నేలలో సంరక్షణ

విశాలాంధ్ర- హనుమంతునిపాడు : ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపిఎన్‌జిసి డైరెక్టర్ ప్రవంతి ఆదేశాల మేరకు జిల్లా డీఈవో ఏ.కిరణ్ కుమార్ సూచనల మేరకు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ చిత్తడి నేలలను పరిరక్షించడం ద్వారా జీవవైవిధ్యం పెరుగుతాయన్నారు. అలానే కాలుష్య కారకాలు తగ్గుతాయన్నారు. నీటిలోని వ్యర్థాలను వడపోసి భూగర్భ జలాల నాణ్యతను పెంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సిహెచ్ కొండయ్య కోఆర్డినేటర్ కె.శశిభూషణ్ గౌడ్, వెంకటేశ్వర్లు,నాగమణి,దద్దాల శ్రీను,ఆర్.శ్రీను,నారాయణరెడ్డి, బాలయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు డిటేటింగ్ వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు, బహుమతులను అందచేయడం జరిగింది.

పెద్దారవీడు, దోర్నాల పోలీస్ స్టేషన్లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పెద్దారవీడు, దోర్నాల : పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పెద్దారవీడు, దోర్నాల పోలీస్ స్టేషన్‌లను మంగళవారం జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, పాత పోలీస్ క్వార్టర్స్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, పలు సిడి ఫైల్స్ ను మరియు జనరల్ డైరీ తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు/చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు. మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడు నడతకలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. స్కూల్స్, కళాశాల విద్యార్థినిలకు గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, ప్రజలకు ఫేక్ లోన్ యాప్స్, ఇన్వెస్ట్ మెంట్ లోన్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు మరియు ఇతర సైబర్ నేరాలపై విస్తృత అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వై.పాలెం సిఐ ప్రభాకర్ రావు, పెద్దారవీడు ఎస్సై అనిల్ కుమార్, దోర్నాల ఎస్సై మహేష్ మరియు సిబ్బంది ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో దోర్నాల విద్యార్థులకు స్వర్ణ పతకం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో దోర్నాల విద్యార్థుల ప్రతిభ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు షేక్. అర్షద్ భాషా (10.వ. తరగతి), షేక్. రఫీ (పూర్వ విద్యార్థి), షేక్. అబ్దుల్ కపిల్ (9.వ. తరగతి) అండర్ - 19 విభాగము నందు జాతీయ స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి అద్భుతమైన ప్రతిభను కనపరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకొన్నారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్ వి.నారాయణరెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. నాగమూర్తి , మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పి. రామా నాయక్, హెచ్ రామానాయక్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి వేదిక ఈ జాతీయ స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలు ఢిల్లీ నగరంలో గత నెల జనవరి 28 నుండి 30వ తేదీ వరకు జరిగిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనపరిచి. గోల్డ్ మెడల్స్, కప్, మెరిట్ సర్టిఫికెట్స్ కైవసంలి చేసుకుని, విజయ భేరి మ్రోగించి పాఠశాల ఘనతను ఘనంగా చాటారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

క్యాన్సర్‌పై పోరులో మేము సైతం

విశాలాంధ్ర-ఒంగోలు : క్యాన్సర్ నివారణ మరియు చికిత్స విషయంలో పలు సేవలు జిజిహెచ్‌లో అందుబాటులో ఉన్నాయని, ఈ మేరకు నిబద్ధత కలిగిన వైద్య సేవలు అందిస్తామని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా ఏడుకొండల రావు, సూపరెంటెండెంట్ డా టి జమున వెల్లడించారు. కళాశాల ప్రాంగణం నుంచి క్యాన్సర్ ర్యాలీని అడ్మినిస్ట్రేటర్ డా అద్దయ్య, డిప్యూటీ సూపరెంటెండెంట్ డా నామినేని కిరణ్‌తో కలసి ప్రారంభించారు. ఈ ఏడాది 'యునైటెడ్ బై యూనిక్' అనే థీమ్‌ని తీసుకొచ్చారని, క్యాన్సర్‌ను దూరం చేసి వివిధ అంశాలపై దృష్టి సారించడమే దీని లక్ష్యం వీరు తెలిపారు. జిజి హెచ్‌లో ప్రివెంటివ్ అంకాలజి తో పాటు సర్జికల్ అంకాలజి విభాగాలు ఉన్నాయని, ప్రజలకు ఎటువంటి వైద్య సేవలు అయినా అందించేందుకు సిద్ధంగా వున్నారని తెలిపారు. డెంటల్ విభాగంలో వెల్‌స్కోప్ అనే పరికరం ద్వారా పొగాకు నమలడం ద్వారా వచ్చే నోటి క్యాన్సర్ ను గుర్తించే సౌలభ్యం ఉందన్నారు. ఈ ర్యాలీలో సర్జికల్ అంకాలజి స్పెషలిస్ట్ డా కిషన్ బాబు, కోఆర్డినేటర్ డా బి తిరుమలరావు పాల్గొన్నారు.

పెంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దారపనేని, బైరెడ్డి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు మంగళవారం, శ్రీ సూర్య జయంతి రథసప్తమి సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. టిఎన్ఎస్ వి.ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోకనాయుడు బాబు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహానాయుడు, యర సింగ్ రాయుడు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

విగ్రహ రాజకీయాలు మానుకోవాలి

- ఎన్టీఆర్ చిత్రపటానికి పసుపునీళ్ళతో శుద్ధి చేసిన తెలుగు తమ్ముళ్లు
- విగ్రహ రాజకీయానికి తెర లేపిన మాజీ మంత్రి పాలేటి
- టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు విగ్రహ ఏర్పాటుకు బులుగు నేతలకేం పని:తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - చీరాల : వైసీపీ నేతలు విగ్రహ రాజకీయాలు మానుకోవాలని చీరాల టీడీపీ పట్టణాధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం చీరాల గడియార స్తంభం సెంటర్లో గజవల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన పసుపు నీళ్ళతో ఎన్టీఆర్ చిత్రపటాన్ని కడిగి శుద్ధి చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా అన్న నందమూరి తారక రామారావు రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా టీడీపీ స్థాపించారన్నారు. నియోజక వర్గంలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలంటే టీడీపీ శ్రేణులు ఎమ్మెల్యే మాల కొండయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి పాలేటి వైసీపీ శ్రేణులతో కలసి ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చెయ్యడం ఏమిటని ప్రశ్నించారు.గత వైసీపీ ప్రభుత్వ హయంలో టీడీపి కార్యకర్తలను కేసులతో వేధించి,స్వయంగా చంద్రబాబును సైతం అక్రమ కేసులు బనాయించిన వైసీపీ నాయకులు నేడు తగుదునమ్మా అంటూ ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తారా అని ప్రశ్నించారు.మొన్నటి దాకా అధికార వైసీపీలో ఉండి నేడు ఏ పార్టీలో ఉన్నారో తెలియని మాజీ మంత్రి పాలేటి ప్రశాంతంగా వున్న చీరాలలో విగ్రహ రాజకీయాలు మానుకోవాలన్నారు.వైసీపీ నేతల తాకిడితో అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి మలినం అంటిందని పసుపు నీళ్ళతో మలినాన్ని శుభ్రం చేయాలని పసుపు నీళ్ళతో ఎన్టీఆర్ చిత్రపటాన్ని శుభ్రం చేశారు.చట్ట ప్రకారం అన్ని అనుమతులు తెచ్చి ఎమ్మెల్యే మాలకొండయ్య ఆధ్వర్యంలో చీరాల లో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని కౌన్సిల్ తీర్మానం చేస్తే అన్ని అనుమతులు మంజూరు అయినట్టు కాదని కలెక్టర్ అధ్యక్షతన త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో అనుమతులు తీసుకొని ఎమ్మెల్యే మాలకొండయ్య అధ్యక్షతన ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం వైసీపీ కౌన్సిలర్లు శంకుస్థాపన చేస్తున్న ఫోటోలను చించివేశారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం,బిజెపి,జనసేనా కూటమి నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

అనుమానస్పదంగా సందీప్ మృతి

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని అడుసుమల్లి ఎస్సీ కాలనికి చెందిన విద్యార్థి కుంచాపు సందీప్(15) అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటనతో కాలనీలో విషాదఛాయలు అలుముకు న్నాయి. సందీప్ ఆదివారం రాత్రి స్నేహితులతో కలిసి ఇంటినుండి బయటకు వెళ్ళాడు. రాత్రికి రాకపోవటంతో పర్చూరు పోలీసు స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేసారు. పోలీసులు గ్రామానికి చేరుకొని వివరాలు సేకరించారు. అయితే మంగళవారం ఉదయం కాలనీకి సమీపంలోని పంట కాల్వల్లో మృతిదేహమై కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి పంచనామా పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అందించారు. స్నేహితుల వలన సందీప్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విచారణ చేపట్టాలని పోలీసులను కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మృతుడు తల్లి దండ్రులు కిషోర్‌బాబు, సునీత ఏడు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకుని ఒకరోజు మృతిచెందటంతో అనాధగా మిగిలాడు. అక్కకు వివాహం ఐపోయింది. బాబాయి మరియబాబు వద్ద సందీప్ ఉంటూ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుచున్నాడు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

ఘనంగా రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని చింతపల్లిపాడుగ్రామంలో శ్రీచెన్నకేశవ స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణ శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో విశేష ఆదిత్య ఆరాధన కార్యక్రమాలు,విష్ణు చాలీసా ఆదిత్య హృదయ పారాయణలు భక్తి శ్రద్ధలతో పారాయణలో నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల్లో మంచినీటి సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ప్రత్యేక కృషి చేస్తున్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,నియోజకవర్గ టీడీపీ నేత అనగాని శివప్రసాద్‌ల చొరవతో జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య,డబ్ల్యుఎల్ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త సహకారంతో నిజాంపట్నం పంచాయతీ ముంద్రేడు గ్రామంలో మంచినీటి పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.దీనిలో భాగంగా మంగళవారం డబ్ల్యుఎల్ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య కలిసి పైప్‌లైన్‌కు బోర్లు వేసే ప్రాంతాన్ని పరిశీలించారు.మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటుకు తమ వంతు సహకారం అందించిన డబ్ల్యుఎల్ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా నర్రా సుబ్బయ్య సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ నక్కల పోలీరాజు,టీడీపీ నాయకులు పచ్చపట్ల గంగరాజు,నర్రా సునీల్,గ్రామస్తులు ఉన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర - అద్దంకి : రక్తహీనత సమస్యతో బాధపడుతున్న కాకానిపాలెం నివాసి సంధి రెడ్డి హనుమాయమ్మ (85)కు వైద్యులు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం ఎక్కించవలసినదని రోగి కుటుంబ సభ్యులకు తెలిపారు.రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ చుండూరి మురళి సుధాకర్,షేక్ అబ్దుల్ మాలిక్‌ని ప్రోత్సహించి అతని చేత మంగళవారం హనుమాయమ్మకు రక్తదానం చేయించారు.రక్తదాత అబ్దుల్ మాలిక్‌ను రోటరీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,సంధి రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తామర తెగులుకు నివారణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు మిర్చిలో నల్ల తామర పురుగు నివారణ కొరకు నివారణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎన్.మేరమ్మ అన్నారు.మండలంలోని జాగర్లమూడి పెద్దివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వేసవిలో దుక్కులను లోతుగా దున్ని సిద్ధం చేసుకోవాలని,కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి,తప్పనిసరిగా విత్తన శుద్ధి,చేసి ఒక కేజీ విత్తనంకి 8 గ్రాముల ఇమిడక్లొప్రిడ్‌తో విత్తన శుద్ధి చేసుకోవాలని,నీలి రంగు జిగురు అట్టలను పొలంలో పెట్టుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

లక్ష డప్పుల సభకు తరలిరండి

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 7న హైదరాబాదులో జరగనున్న లక్ష డబ్బులు,వేల గొంతులు సభకు అధిక సంఖ్యలో మాదిగ సోదరులు అద్దంకి మండలం నుండి తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పూనూరి నరేంద్ర మాదిగ మాదిగ సోదరులకు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద చలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తెల్ల శ్రీనివాసరావు,పూనూరి రమేష్,చక్రవర్తి పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని ఆముదాలపల్లి పంచాయతీ కొమర వోలు గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున మూడు పూరిళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,నియోజకవర్గ టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య సంఘటన స్థలానికి చేరుకుని నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.బాధ పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ, సహకారాలు అందే విధంగా కృషి చేస్తామని బాధిత కుటుంబాలకు నర్రా సుబ్బయ్య హామీ ఇచ్చారు.ఆయన వెంట ఆముదాలపల్లి సర్పంచ్ నర్రా కృష్ణ వెంకమ్మ,వీఆర్వో నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మురళి,పందరబోయిన శ్రీనివాసరావు,టీడీపీ నాయకులు పచ్చపట్ల గంగ రాజు,గ్రామస్తులు ఉన్నారు.

మహాప్రస్థానం మహా ప్రభంజనం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : శ్రీశ్రీ మహాప్రస్థానం తెలుగు సాహిత్య రంగాన్ని కుదిపివేసిందని తెలుగువారిని కదిలించి వేసిందని జిల్లా అదనపు ఎస్పీ టీపీ విఠలేశ్వర్ అన్నారు.మహాప్రస్థానం 75 వసంతాల సందర్భంగా శ్రీశ్రీ సాహిత్య నిధి వారి ప్రచురించిన జ్వాలాతోరణం పుస్తకాన్ని మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీసాయిబాబు అధ్యక్షత వహించారు.ఆయన పుస్తకా విష్కరణవిష్కరణ చేశారు.విజయవాడ శ్రీశ్రీ సాహిత్య అధినేత, కవి సింగంపల్లి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాలే కత్తులుగా,ఈటెలుగా మారి,బడబాగ్నిని రగులుస్తాయి అన్నారు. పేదవాళ్ల కన్నీళ్లు తుడుస్తాయి అన్నారు. ఎందరికో స్వాంతన కలిగిస్తాయి అన్నారు. అది భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తుందన్నారు. అటువంటి మహాప్రస్థానాన్ని నేటి యువత పఠించి,స్ఫూర్తి పొందడం ఎంతైనా అవసరం అన్నారు.సభలో శ్రీశ్రీ జాతీయ పురస్కార గ్రహీత అడుసుమిల్లి మల్లికార్జునను అదనపు ఎస్పీ సత్కరించారు.కార్యక్రమంలో ఇంకా చిత్రకారుడు జీవి,ఉపాధ్యాయులు ఎన్. రామకృష్ణ,అధ్యాపకులు అబ్దుల్ కలాం, గురజాల శ్రీనివాసరావు,ఇక్కుర్తి శ్రీనివాస్, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ,మానవత కార్యదర్శి ఎం. ప్రసన్నాంజనేయులు, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు

విశాలాంధ్ర - అద్దంకి : ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులతో వ్యవసాయాన్ని లాబసాటిగా మార్చుకోవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్ అన్నారు. మంగళవారం బొమ్మనంపాడు,జార్లపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏడిఏ మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా రసాయనిక ఎరువులు,పురుగుమందుల పిచికారి ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతులకు రైతు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రత్యేక సంఖ్యలు కేటాయించడం జరుగుతుందని,ప్రతి రైతు తమ ఆధారాలను గ్రామ వ్యవసాయ సహాయకులకు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని దీని ద్వారా రాబోయే రోజుల్లో అన్ని వ్యవసాయ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ పంట నమోదు పదో తేదీతో ముగియనున్నదని ఈలోపు రైతులు సాగు చేసిన పంటలు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు,గ్రామ వ్యవసాయ సహాయకులు వీర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో ఎండు తెగులును నివారణ

విశాలాంధ్ర - అద్దంకి : శనగ పంటలోవచ్చు ఎండు తెగులును పంట మార్పిడి ద్వారా నివారించవచ్చని మార్టూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మంగళవారం పంగులూరు మండలం టి.కొప్పెరపాడు,తక్కెళ్ళపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో రైతులు సాగు చేసిన శనగ,మిరప,మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఏడిఏ మాట్లాడుతూ విత్తనాల ద్వారా ఆశించే పురుగులు,తెగుళ్లను నివారించుటకు విత్తన శుద్ధి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు చిన్నారుల సాయం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : అంధ విద్యార్థులు,కళాకారుల కోసం మండలంలోని రెడ్డిపాలెం విజేత విద్యాలయం స్కూల్ చిన్నారులు సమకూర్చిన రూ.90,799ల ఆర్థిక సహాయంను మంగళవారం స్కూల్‌లో సంస్థ నిర్వాహకురాలు సుమకి చిన్నారులు అందజేశారు. అందుకు సంబంధించిన రూ.90,799ల రసీదును పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాసరావుకు సంస్థ నిర్వాహకురాలు సుమ అందజేశారు. అలాగే విద్యార్థులకు సంస్థ వారు జ్ఞాపికలు ప్రధానం చేసి అభినందించారు.

కాగిత సుధీర్‌బాబుకు పితృవియోగం

విశాలాంధ్ర - బాపట్ల : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు (ఎజయ్య) తండ్రి కాగిత ఆదాం అనారోగ్యంతో మంగళవారం గుంటూరులో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదాం మృతిపట్ల బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి వైసీపీ ఆయా విభాగాల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, అధికారులు ఆదాం మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆదాం అంత్యక్రియులు బుధవారం ఉదయం పట్టణంలోని వెంగళవిహార్‌లో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ షేక్ ఫజల్ రెహమాన్ సూచించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో బాలాజీ హాస్పిటల్ పొన్నూరు వారి సౌజన్యంతో మంగళవారం మండలంలోని అల్లూరు హెల్త్ కేర్ మెడికల్స్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం,క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అమృత గరికపాటి, పీడియాట్రిషన్ డాక్టర్ రేణు కుమార్,గైనకాలజిస్ట్ డాక్టర్ అస్మా షేక్,పంటి వైద్య నిపుణులు డాక్టర్ గాయత్రి స్పందన పాల్గొని సుమారు 230 మందికి వైద్య సేవలు అందించారు. అలాగే ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారందరికీ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి బీపీ,షుగర్, థైరాయిడ్ వంటి రక్త పరీక్షలు సొసైటీ తరఫున ఉచితంగా నిర్వహించారు. ఆర్గనైజర్ శ్రీనివాసరావు, సీనియర్ గ్రామీణ వైద్యులు డాక్టర్ రామాచార్యులు,హెడ్మాస్టర్ పద్మా రావు,పంచాయతీ సెక్రెటరీ పద్మావతి,బాలాజీ హాస్పిటల్,హెల్త్ కేర్ మెడికల్స్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలు పరిశీలన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నమోదు (ఫార్మర్ రిజిస్టర్) ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు డి.విజయ్ బాబు అన్నారు. మంగళవారం ఆరుంబాక కావూరు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు సలహాలు సూచనలు అందించారు. మండలంలో 30 శాతం మాత్రమే ఈ కేవైసీ పూర్తయిందని మిగిలిన రైతులకు కూడా రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవస్థాయ సహాయకులను కలిసి పూర్తిచేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు శ్రేయస్సు కోసం ప్రవేశపెట్టిన రైతు నమోదు కార్యక్రమంలో తప్పనిసరిగా మండల రైతులు నమోదు చేయించుకోవాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అంది అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పంట పొలాలను పరిశీలించి రైతులకు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.మహేష్‌బాబు,విస్తరణ అధికారులు దాసరి మాధవి,తిరుపతమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

విశాలాంధ్ర - మార్టూరు : మండల కేంద్రం మార్టూరులో మంగళవారం అధికారులు ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. గత నెల రోజులుగా మండలంలోని 16 గ్రామాలలో నిర్వహించిన తనిఖీలలో భాగంగా మంగళవారం మండల స్థాయి ప్రజావేదికను నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో నిర్వహించిన పలు పనులకు సంబంధించిన రికార్డులను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఏవి విజయలక్ష్మి ఎంపీడీవో వై.శ్రీనివాసరావు,విజిలెన్స్ అధికారి శోభన్,ఏపీడి.కోటానాయక్,ఏపీఓ లక్ష్మీనారాయణ సోషల్ ఆడిట్ టీం ఎస్ఆర్‌పి చిరంజీవి ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలి

పశుసంవర్ధక శాఖ ఏడీ బి.నాంచారయ్య



విశాలాంధ్ర - నిజాంపట్నం : పౌల్ట్రీ రైతులందరూ బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ రేపల్లె ఏడీ బి.నాంచారయ్య సూచించారు. మంగళవారం అయన మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాలో వైరస్ మూలంగా నాటు కోళ్లు, బ్రాయిలర్, లేయర్స్ పెద్ద ఎత్తులో చనిపోతున్నాయని చెప్పారు. ఇందుకు వైరస్ నిర్ధారణ నిమిత్తం శాంపిల్స్‌ని వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పూణేకి పంపడం జరిగిందని రిజల్ట్ కోసం వేచి చూస్తున్నామన్నారు. ఈ లోపు పౌల్ట్రీ రైతులందరూ తమ షెడ్డులు వద్ద బ్లీచింగ్ పౌడరు చల్లాలని,ఫినాయిల్‌తో శుభ్రపరచుకోవాలని సూచించారు. ప్రజలు చనిపోయిన కోళ్ళని ఎట్టి పరిస్థితుల లోను తినకూడదని చెప్పారు. చనిపోయిన కోళ్లను కాల్చడం లేదా మూడు అడుగుల గొయ్యి తీసి పాతి పెట్టాలని అలాగే చనిపోయిన కోళ్లను కాలువలలో,రోడ్డు మార్జిన్లలో పడేయకూడదని చెప్పారు. ప్రజలు అనవసరమైన వదంతులను నమ్మకుండా ఆరోగ్యంగా ఉన్న కోళ్లను,కోడి గుడ్డులను తినవచ్చని చెప్పారు. ఈ వైరస్ మనుషులకు,పశువులకు సోకినట్లుగా నిర్ధారణ కాలేదని ఏడీ తెలిపారు.

జగన్‌ను కలసిన కోన రఘు

విశాలాంధ్ర - బాపట్ల : తాడేపల్లిలోని వైసీపీ అధినేత జగన్ నివాసంలో మంగళవారం వైసీపీ రాష్ట్ర ప్రముఖ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు పార్టీ పటిష్టతపై సుధీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. అనంతరం ఫోటో దిగేందుకు వచ్చిన కోన రఘుపతిని డ్రెసింగ్ స్టైల్ చూసిన జగన్ కుర్రాడిలా అవుతున్నావ్ ఏంటీ రఘు అన్నా అని చమత్కరించారు.

క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం సి ఎస్ పురం లోని బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులకు క్యాన్సర్ పై గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్,ఆర్ టి సి కండక్టర్ మంద్రు రమేష్ బాబు అవగాహన కల్పించారు. పొగాకు గుట్కా, అల్కహాల్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందని అన్నారు. తల్లిదండ్రులకు ఇవి తీసుకోకుండా అవగాహన కలిగించాలని విద్యార్థులకు తెలిపారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సాహించడమే ఈ దినోత్సవం ప్రాముఖ్యతని హెల్తీ లైఫ్?స్టైల్?తో క్యాన్సర్? కేసులను నిరోధించ వచ్చని అన్నారు. ప్రతి సంవత్సరం క్యాన్సర్? డేని ఒక్కో థీమ్?తో చేస్తారని ఈ ఏడాది 'యునైటెడ్ బై యూనిక్' అనే థీమ్?ని అంశం గా తీసుకోని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రమాద కారకాలను తగ్గించడం వల్ల 30 నుంచి 50 శాతం క్యాన్సర్?లను నివారించ వచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిందని అన్నారు. బయటతినే ఫుడ్స్, సింథటిక్ కలర్స్, అన్‌హెల్తీ ఫుడ్ క్యాన్సర్ కారకాలను పెంచుతుంది కాబట్టి తినే ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్? ప్రోటీన్లతో నిండి ఆహారం ఉండేలా చూసుకోవాలని అన్నారు. రోజు పౌష్టికాహారం తీసుకుంటూ యోగ, మెడిటేషన్, వ్యాయామం చేయాలని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దఓబినేనిపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని పెద్దఓబినేని పల్లి, చిన్నఓబినేనిపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ మాట్లాడుతూ రబీ 2024 సీజన్లో పంటలు వేసి ఈ - పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఉద్యానవన విస్తరణాధికారి శేషగిరి, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చుతున్న 'శ్రీ ప్రతిభ'

- కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు
- చంద్రబాబు దూరదృష్టి కారణంగానే విదేశాలలో తెలుగు గ్రామీణ విద్యార్థులకు ఉద్యోగాలు
- 20లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి తెస్తున్నాం
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి
- ఘనంగా వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : శ్రీ ప్రతిభ విద్యాసంస్థల 43వ వార్షికోత్సవం ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని పేర్నమిట్టలో గల శ్రీ ప్రతిభ విద్యా సంస్థల ఆవరణములో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు హాజరయ్యారు. వీరిని శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత సాధారణ విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దిన ఘనత శ్రీ ప్రతిభ విద్యాసంస్థలకే దక్కుతుందన్నారు.ప్రతి ఒక్కరికి విద్య ఎంతో విలువైనదన్నారు. గతంలో అందరి దృష్టి విద్య కన్నా సంపాదన పైనే ఎక్కువగా ఉండేది అన్నారు. అయితే ప్రస్తుతం నేడా పరిస్థితి లేదన్నారు. విద్యార్థులు విద్య ద్వారా ఉపాధి పొందే వరకు, లేదా ఉద్యోగం సాధించే వరకు కొనసాగిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు దూర దృష్టి కారణంగానే నేడు విదేశాలలో మన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడి మెరుగైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఇంటర్మీడియట్ చదువు చాలా కీలకమైందని,ఈ వయసులో అందరూ విద్య పైనే దృష్టి సారించాలన్నారు. ఎంజాయ్మెంట్ కు అధిక సమయం వెచ్చిస్తే విలువైన కాలం తిరిగి రాదన్నారు. విద్యార్థుల మెరుగైన విద్య కోసం ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల ద్వారా విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందుకు అనుకూలంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆహ్వానిస్తున్నామన్నారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాల సహకరిస్తున్నామన్నారు. కార్పొరేట్ కళాశాలలలో రాష్ట్రంలో బాగా చదివే విద్యార్థుల ద్వారా అడపాడప రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధిస్తుంటే, శ్రీ ప్రతిభ విద్యాసంస్థలు మాత్రం సాధారణ గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్ది రాష్ట్ర స్థాయిలో అత్యధిక ర్యాంక్ లు కలిగిన విద్యార్థులతో పాటు, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధిస్తున్న విద్యాసంస్థగా నిలవడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా హాజరైన సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత లక్ష్యాలను సాధించాలంటే విద్యు ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఇంటర్మీడియట్ రెండు

సంవత్సరాలు విద్యార్థులు ఎంజాయ్ చేయకుండా బాగా చదివి చదువు చెప్పిన విద్యాసంస్థల, తల్లిదండ్రులకు పేరు తేవాలని సూచించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ 42 సంవత్సరాలు పాటు విద్యాసంస్థ అభివృద్ధి పథంలో నడపడం శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు కే సాధ్యమైంది అన్నారు. నల్లూరి వెంకటేశ్వర్లు చూపిన మార్గంలో ఆయన కుమారులు సీతారామాంజనేయులు, జయప్రకాష్ నారాయణ్ విద్యాసంస్థలు అభివృద్ధికే పాటుపడటం శుభ పరిణామం అన్నారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు తమ పిల్లల్ని కూడా అదే విద్యాసంస్థల్లో చదివించడం గొప్ప విశేషం అన్నారు. శ్రీ ప్రతిభ విద్యా సంస్థలు చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా విద్యా సంస్థలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య రావాలంటే అందుకు తగిన వాతావరణం, మంచి ఆహారం, మెరుగైన విద్యాబోధన తోనే సాధ్యమన్నాడు. అటువంటి మౌలిక వసతులు శ్రీ ప్రతిభ విద్యాసంస్థలు అందిస్తుందన్నారు. అందుకే గత 43 సంవత్సరాలుగా శ్రీ ప్రతిభ విద్యాసంస్థలు ప్రతి ఏడాది రాష్ట్ర స్థాయి ర్యాంకులను హస్తగతం చేసుకుంటుందని గుర్తు చేశారు. విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటు నిస్తున్న విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, సంతనూతలపాడు తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, డి ఐ ఈ ఓ శ్రీనివాసరావు, డీఈవో కిరణ్ కుమార్, డిప్యూటీ డిఇఓ చంద్రమౌళి, కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, శ్రీ ప్రతిభ విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఇస్మాయిల్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల సంబరాలు అంబరాన్నంటాయి.

నేడు కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : కార్మిక కర్షక వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ ఈనెల 5వ తేదీన చర్చిసెంటర్లో నిర్వహించే కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవన్లో మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ నాయకుల జేఏసీ సమావేశం ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జురి జయంతి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ జాతీయస్థాయి సంయుక్త కిసాన్ మోర్చ, ట్రేడ్ యూనియన్ల పిలుపుమేరకు ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులను, రైతు కూలీలను విస్మరించి మధ్యతరగతి పేరున ఉద్యోగ వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు మేలు జరగటాన్ని నిరసిస్తూ ఈనెల 5వ తేదీన బడ్జెట్ కాపీల దహనం కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చింది అన్నారు. బుధవారం ఒంగోల్ కలెక్టర్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, చర్చి సెంటర్లో బడ్జెట్ ప్రతుల దహనం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు. రెడ్డి స్టార్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పద్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, సంఘం జిల్లా అధ్యక్షులు టి రాము, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

దర్శి కొండపై గుప్త నిధుల కలకలం

విశాలాంధ్ర-దర్శి : దర్శి కొండ పై గుప్తనిధుల తవ్వకాల కలకలం రేపింది. పట్టణంలోని శివాజీ నగర్ కొండపైన గుప్తనిధులు తవ్వుతున్న ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు గత కొద్ది రోజులగా గుతుతెలియని వ్యక్తులు గోప్యంగా కొండపై గుప్తనిధుల కోసం భారీ గుంతలను తొవ్వుతున్నట్లు గొర్రెల కాపరులు సమాచారం మేరకు ఘటన స్థలానికి పోలీసులు వెళ్ళటం తో అక్కడ గుప్త నిధులు తవ్వుతున్న ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు అరెస్ట్ చేశారు.

నారాయణస్వామిని దర్శించుకున్న బోయళ్ల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-సీఎస్పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానాన్ని రథసప్తమి సందర్భంగా మంగళవారం సీఎస్పురం మాజీ సింగిల్విండో అధ్యక్షులు రియల్టర్ బోయళ్ల నారాయణరెడ్డి మిత్ర బృందం నారాయణస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు మాంకాలి ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శేష వస్త్రాలతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరికూటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..

నైపుణ్య శిక్షణపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : యువతకు కృత్రిమ మేధస్సు మరియు సంబంధిత కొత్త నైపుణ్య శిక్షణ అందించుటకు పరిశోధనలు, ప్రవేశపెట్టిన పథకాలు, నమోదయిన యువత, కేటాయించిన, వాడిన నిధులు, పరిశ్రమలకు అవసరమైన శిక్షణపై ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు.

తహసీల్దార్, సచివాలయం సిబ్బందిపై సబ్కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మర్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ తనిఖీ చేశారు. ఒంగోలు నుండి హైద్రాబాద్ వెళ్ళే నేషనల్ హైవే ఇటీవలే వివాదంలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే, అయిన సుప్రీమ్ కోర్టు నేషనల్ హైవే పనులకు అనుమతి ఇచ్చినా నేపథ్యంలో మరల చిన్న వివాదం చెలరేగింది.ఆ విషయంపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మార్కపురం సబ్ కలెక్టర్ నరాజాముల తండా గ్రామ రికార్డులను సరిగ్గా ఉన్నాయా లేవా అని పాత అండగల్, పాత 1బీ రికార్డులను పరిశీలించారు. కార్యాల యంలోని ప్రతి గదిలోని రికార్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మంగళవారం పర్యటనలో భాగంగా పుల్లలచెరువు మండల కేంద్రంలోని 919 సర్వేనెంబర్ గల 7 ఎకరాల 42 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని కొందరు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారని దానిలో భాగంగానే మంగళవారం ఆ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ తక్షణమే స్పందించారు.919 సర్వే నెంబర్ కు సంబంధించిన రికార్డులను సబ్ కలెక్టర్ తన వద్దకు తీసుకురావాలని రెవిన్యూ సిబ్బందికి తెలియజేశాడు. ఇన్చార్జి తహసీల్దార్, డిప్యూటీ తహశిల్దార్ సెలవులలో ఉండడంతో తహశిల్దార్ కార్యాలయంలో సమయానికి ఉద్యోగులు ఎవరు లేకపోవడంతో రెవిన్యూ సిబ్బందిపై మండిపడ్డారు.దీంతో వారిని రికార్డులు తీసుకొని ఒంగోలుకు రావాలని సబ్ కలెక్టర్ ఆదేశించి వెళ్లారు.

సిబ్బంది రాక ఖాళీగా ఉన్న సచివాలయం-2 :-

పుల్లలచెరువు తహశీల్దార్ కార్యాలయమునకు వచ్చిన మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ ఆకస్మికంగా పుల్లలచెరువు-2 సచివాలయాన్ని తనిఖీ చేశారు. సబ్ కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో సచివాలయంలో సిబ్బంది కనీసం ఒక్కరు కూడా లేక సచివాలయం మొత్తం ఖాళీ కుర్చీలు కనిపించడంతో సబ్ కలెక్టర్ ఒక్కసారిగా ఆగ్రహనికి గురయ్యాడు. వెంటనే సచివాలయం సిబ్బంది మొత్తానికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని అధికారులకు సూచించారు. సచివాలయం సిబ్బంది పనితీరుపై పుల్లలచెరువు ఎంపీడీవో వసంతరావు నాయక్ ఫోన్ చేసి తెలుసుకున్నారు. వెంటనే సచివాలయం సిబ్బంది మొత్తాన్ని వీడియో కాన్ఫరెన్స్ రావాలని ఎంపీడీవో కి తెలిపారు.అలాగే సచివాలయం రికార్డును,రోజువారి హాజరు రిజిస్టర్ ను సబ్ కలెక్టర్ పరిశీలించారు.

ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని చీరాల మండలం చీరాల నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీసూర్య భగవాన్ దేవాలయాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీసూర్య దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీసూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ ప్రత్యక్ష దైవం అయిన శ్రీసూర్య భగవానుడు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు,తెదేపా,భాజపా,జనసేనపార్టీల నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన దర్శకలు రావిపూడి

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రముఖ సినీ దర్శకులు అనిల్ రావిపూడి మర్యాద పూర్వకంగా కలవగా చంద్రబాబు,అనిల్ రావిపూడిని అభినందించారు.సంక్రాంతికి వెంకటేష్ హీరోగా నిర్మించిన సంక్రాంతికి వస్తున్నాం మూవీ ఘన విజయం సాధించటంతో అనిల్‌ను చంద్రబాబు అభినందించారు.నందమూరి బాలకృష్ణకు పద్మభూషణం అవార్డు రావడంతో,చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి ఇచ్చిన ప్రైవేట్ ఫంక్షన్‌లో అనిల్ ఆయనను కలిశారు.అనిల్ నిర్మిస్తున్న ఎనిమిది సినిమాలు సూపర్ హిట్‌లు సాధించిన సంగతి తెలిసినదే.అనిల్ నందమూరి బాలకృష్ణతో తీసిన భగవాన్ కేసరి మూవీ సూపర్ డూపర్ హిట్ కావడంతో బాలకృష్ణతో ఆయనకు మంచి సంబంధాలు ఏర్పడినవి.అనిల్ స్వగ్రామం యద్దనపూడి మండలం చిలుకూరివారిపాలెంలో అభిమానులు, కే.కృపారావు,జీవన్‌బాబు,కరణం శ్రీనివాసరావు,కమ్మ పద్మారావు,తొట్టెంపూడి వీరయ్య,గ్రామస్తులు,కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు.

లోకోస్ యాప్‌పై సమావేశం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల క్లస్టర్ పరిధిలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలోని గ్రామ సంఘం అసిస్టెంట్లకు లోకోస్ యాప్ గురించి బాపట్ల మండల మహిళా సమైక్య స్త్రీ శక్తి భవనంలో ఏరియా కో-ఆర్డినేటర్ సుబ్బారావు ట్రైనింగ్ కార్యక్రమాని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యురాలి వివరాలు ప్రతి సంఘం లావాదేవీలు నేటి నుంచి జాతీయ పోర్టల్ అయిన లోకోస్ యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కోటేశ్వరరావు,రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ ఎన్.అనురాధ, జి.ఈశ్వరి గ్రామ సంఘ అసిస్టెంట్లు అడిగినటువంటి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రతిది జాగ్రత్తగా నమోదు చేయాలని శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐబిడిపియం కె.రవికుమార్,ఏపీఎంలు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి,కె.సంతోష్ కుమార్,డి.సురేష్,సీసీలు,మూడు మండలాల గ్రామ సంఘం అసిస్టెంట్లు తదితరుల పాల్గొన్నారు.

పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

10న ఇళ్ల స్థలాల కోసం ఆర్డీవో కార్యాలయం వద్ద వినతి పత్రాలు అందిస్తాం: సీపీఐ

విశాలాంధ్ర - చీరాల : ఇళ్ల స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ అన్నారు. మంగళవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్,మేడ వెంకట్రావులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్ళు లేని పేదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే మంజూరు చేయాలన్నారు.స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయిన పేదలు గూడు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఎన్నికలలో గెలుపు కోసం పేదల తలుపులు తట్టే రాజకీయ పార్టీలు పేదల అవసరాలను గుర్తించి న్యాయం చేయటంలో విఫలమవుతున్నాయని అన్నారు. .ప్రభుత్వమే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇళ్ళు లేని పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే బాగుండేదని ప్రజల వద్దకు పాలన ఏనాటికీ ప్రజలకు అందుతుందో అర్థం కావడం లేదన్నారు.ఇప్పటికే చీరాల నియోజకవర్గంలో సీపీఐ పిలుపుతో సుమారుగా 530 నివేశన స్థలాల కోసం అప్లికేషన్లు అందించామని ప్రభుత్వం విచారణ చేస్తే మరిన్ని పెరిగే అవకాశం ఉందన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో నియోజకవర్గంలోని పేదలు ఇళ్ల స్థలాలు కోసం కదం తొక్కారని,ఇంటి నివేశన స్థలం లేని పేదలు ఈ నెల 10న చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్దకు వస్తే ఇళ్ల స్థలాల కోసం చీరాల ఆర్డీఓకి వినతి పత్రం అందిస్తామన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ వేటపాలెం మండల కార్యదర్శి డి. వెంకటేశ్వర రెడ్డి,సీపీఐ పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్,అచ్యుతుని బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మధ్యాహ్న భోజనం వితరణ

విశాలాంధ్ర - చీరాల : కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా విద్యను అందిస్తూ కళాశాల స్థాపించిన నాటి నుండి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల టైమ్ టేబుల్ ప్రకటించిన నాటినుండి పరీక్షల ముందు రోజు వరకు విద్యార్థులకు ప్రతిరోజు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు.అందులో భాగంగా బెంగుళూరులో నివాసం ఉండి సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న దీపికా, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విద్యార్థుల భోజనం నిమ్మిత్తం 10,000 రూపాయలను దీపికా,శ్రీహర్ష దంపతులు కళాశాల యాజమాన్యంకు అందచేశారు.ఈ సందర్భంగా కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు,ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ దీపిక శ్రీహర్ష దంపతులు గత పది సంవత్సరాల నుండి తమ కళాశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజనం పథకానికి క్రమం తప్పకుండా ఆర్థిక సాయం అందజేస్తున్నారని వారికి కళాశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కళాశాల వేసవి సెలవులు అనంతరం కూడా విద్యార్థులకు నోటు పుస్తకాలను కూడా వారు అందిస్తున్నారని,నేటి పోటీ ప్రపంచంలో పేద మధ్య తరగతి విద్యార్థులు ఎక్కడ ఇబ్బందులు పడకుండా విద్యను సాగించడానికి తమ కళాశాల సిబ్బంది సహాయ సహకారాలతో దాతల ధాతృత్వంతో నిరంతరాయంగా గత 20 సంవత్సరాల నుండి ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ రావు,కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు,రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు, గారపాటి మంజుల,శివపార్వతి,షీలా,కృష్ణవేణి,భరత్,వినీల, నీలిమ,జ్యోతి,జార్జ్,దుర్గ ప్రసాద్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెంబర్ల ఆధారంగా విచారణ జరిపించాలి

- దళితుల భూములు ఆక్రమించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి
- జైభీమ్‌రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల నియోజకవర్గంలో దళితుల భూములను ఆక్రమించుకన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య తెలిపారు. బాపట్లలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్రె కోటయ్య మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ విలేకర్ల సమావేశంలో నియోజకవర్గంలో ఎవరైనా భూదంద వారి చేతిలో మోసపోతే నా దృష్టికి తీసుకు వస్తే తోడుగా ఉంటానని అభయ హస్తం ఇవ్వటం సంతోషకరం అన్నారు.పడమర బాపట్లలో దళితులకు ఇచ్చిన వంద ఎకరాల భూములను బడాబాబుల చేతిలో ఉన్నాయన్నారు. సర్వే నెంబర్ల ఆధారంగా వెంటనే విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారిపైన నియోజకవర్గంలో అక్రమ కట్టడాలు కట్టిన వారిపై విచారణ జరిపించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చర్ల వినయ్ రాజు పాల్గొన్నారు.

అంధులకు శ్రీచైతన్య విద్యార్థులు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొల్లూరు : అందులకు సహాయం చేసేందుకు కొల్లూరు శ్రీ చైతన్య విద్యా విహార్ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో హైద్రాబాద్‌కు చెందిన ఐవిధ సంస్థ ఆధ్వర్యంలో అంద యువతీ, యువకులు పాటలు, సంగీత విభావరి నిర్వహించారు. అనంతరం అందులను ఆదుకునేందుకు పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా సేకరించిన రూ. 1, 27, 700 నగదును పాఠశాల డైరెక్టర్ పావులూరి వెంకటేశ్వరరావు సంస్థ నిర్వాహకురాలు సుమకు అందజేశారు. కార్యక్రమంలో ఉషారాణి, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల పరిషత్తు సమావేశం

విశాలాంధ్ర-కొల్లూరు: సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, సలహాలు, ప్రభుత్వ శాఖలు వ్యవహరించాల్సిన తీరుతెన్నులపై ఎటువంటి చర్చలు జరపకుండా కొల్లూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం సాధాసీదాగా జరిగింది. మంగళవారం మండలపరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో మొక్కుబడిగా సమావేశం నిర్వహించి ముగించారు. ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలలో పథకాలు, చేపడుతున్న విదివిధానాలపై వివరించడం వరకే మండలపరిషత్తు సమావేశం పరిమితం అయ్యింది. వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీడీఓ కె. నరశింహరావు, తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.